ఎయిమ్స్‌లో కడప విద్యార్థి ప్రతిభ
- ఆల్ ఇండియా 230వ ర్యాంక్

ప్రజాశక్తి - కడప అర్బన్

విజయకృష్ణ

ఈ నెల 10న నిర్వహించిన ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్స్ జాతీయ స్థాయి పరీక్షల్లో కడప నగరం, శంకరాపురానికి పండ్ల విజయకృష్ణ మెడికల్ పీజీ ఎంట్రన్స్‌లో ప్రతిభ కనబరిచారు. ఆల్ ఇండియా 230వ ర్యాంక్ సాధించారు. విజయకుమార్ తండ్రి పండ్ల ఆంజనేయులు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. తల్లి సరళ అన్నమయ్య జిల్లా మల్టీపర్పస్ హెల్త్ ఎక్స్‌పెటేషన్ ఆఫీసర్ పనిచేస్తున్నారు. ఈయన గతంలో కడప రిమ్స్‌లో ఎంబిబిఎస్ చేసే సమయంలో గోల్డ్ మెడల్ సాధించడం గమనార్హం. తల్లిదండ్రులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల కోసమే

పాలస్తీనాపై ఇజ్రాయెల్ యుద్ధం

- సిటిజన్ ఫోరమ్ సదస్సులో ప్రముఖ పత్రికా సంపాదకులు ఎన్.వేణుగోపాల్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ప్రపంచ రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల కోసమే పాలస్తీనాలో ఇజ్రాయెల్ నరమేధం సాగిస్తోందని వీక్షణం పత్రిక సంపాదకులు ఎన్.వేణుగోపాల్ పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ హాలులో సిటిజన్ ఫోరం అధ్యక్షులు రాజా వెంగల్‌రెడ్డి అధ్యక్షతన ప్రపంచ శాంతి వర్ధిల్లాలి, పాలస్తీనాపై దౌర్జన్యం నశించాలి, యుద్ధంవద్దు అనే పేరుతో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో 1948 ముందు ఇజ్రాయెల్ అనే దేశమే లేదన్నారు. రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం అమెరికా, బ్రిటన్, ఐక్యరాజ్య సమితి చేసిన కుట్ర ఫలితంగా ఇజ్రాయెల్ అనే దేశం ఏర్పడిందని తెలిపారు. పశ్చిమా సియాలోని పలు అరబ్బు దేశాల్లో చమురు నిల్వలు బయటపడడంతో నేపథ్యంలో ప్రపంచ ఆధిపత్య రాజకీయాల కోసం ఇజ్రాయెల్ అనే దేశాన్ని ఏర్పాటు చేశాయన్నారు. ఇజ్రాయెల్ దుందుడుకు, దుర్మార్గపు చర్యలతో పాలస్తీనాపై దాడులు చేస్తూ వెస్ట్‌బ్యాంక్, గాజా ప్రాంతాలకు పాలస్తీనా దేశాన్ని పరిమితం చేసిందని తెలిపారు. 55 శాతంగా ఉన్న ఇజ్రాయెల్ 85 శాతానికి పెంచుకుంటూ పోయిందని వివరించారు. పాలస్తీనా దేశాన్ని ప్రపంచంతో ఎటువంటి సంబంధాలు లేకుండా దిగ్బంధిం చిందన్నారు. ఫలితంగా ఆహారానికి, మందుల సరఫరా చేయ కుండా నిరోధిస్తోందని తెలిపారు. ఇటువంటి దారుణాలకు పాల్పడుతున్న ఇజ్రాయెల్ దిగ్బంధన ప్రాంతాల నుంచి వెళ్లిపోవాలని ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో పలుమార్లు తీర్మానాలు చేసినప్పటికీ పాటించడం లేదన్నారు. యాసర్ అరాఫత్ హయాంలో ఓస్లోలో కుదిరిన ఒప్పందానికి తూట్లు పొడిచిందని తెలిపారు. ప్రపంచంలో చాలా మంది యూదుల, అరబ్బుల సమస్యగా పరిగణిస్తూ మత యుద్ధంగా చూస్తున్నారని తెలిపారు. యూదుల మీద దాడి చేయడానికి ముస్లిములు చూస్తున్నారని, హింసావాదులని,

సదస్సులో మాట్లాడుతున్న ప్రధానవక్త వేణుగోపాల్

మూర్ఖులని, అనాగరికులని, వారి మీద దాడి చేయాల్సిందేననే ఇస్లాఫోబియా వ్యాప్తి చేస్తున్నారన్నారు. అమెరికా, బ్రిటన్‌లు పశ్చిమాసియా దేశాలలోని చమురు బావుల కోసమే ఇజ్రాయెలీలను పాలస్తీనాకు పక్కలో బల్లెంగా మార్చారని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు జి.చంద్రశేఖర్, గాలిచంద్ర మాట్లాడుతూ ఇజ్రాయెల్ దరహంకారాన్ని ప్రపంచం ఖండించాలన్నారు. ప్రపంచమంతా యుద్ధం ఆపాలని కోరుతున్నా ఆపక పోవడం వెనుక అమెరికా ఉందన్నారు. ప్రముఖ వైద్యులు సి.ఓబుల్‌రెడ్డి పశ్చిమాసియా వాతావరణమే ఇక్కడా కనిపిస్తోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అనంతరం జిల్లా పరిషత్ సమావేశ హాలు నుంచి కోటిరెడ్డి సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి క్యాండిల్ వెలిగించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఓబుల్‌రెడ్డి, బాబుభాయ్, సుల్తాన్, మెయినుద్దీన్, గుర్రప్ప, వరలక్ష్మీ, డాక్టర్ వినోదిని, సునీత, పిళ్లా కుమారస్వామి, ఎల్ఐసి యూనియన్ నాయకులు రఘునాథరెడ్డి, సిఐటియు నాయకులు శ్రీనివాసులరెడ్డి, రామ్మోహన్, అన్వేష్, దస్తగిరిరెడ్డి, బాదుల్లా, డాక్టర్ ఎం.భాస్కర్ సహా పలువురు మేధావులు, అభ్యుదయవాదులు, ఇంటలెక్చువల్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాల

కేసులపై పోలీసుల దూకుడు

కడప ఎంపీ పిఎ రాఘవరెడ్డిపై సెర్చ్ వారెంట్
మరికొంత మందికి 41ఎ నోటీసులు

రాఘువరెడ్డి (ఫైల్ ఫోటో)


రాఘవరెడ్డి ఇంటికి అంటించిన సెర్చ్ వారెంట్

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

కడప జిల్లా పులి వెందుల నియో జకవర్గంలోని సామాజిక మాధ్యమాలలో అసభ్యకర పోస్టులు కేసులపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఆరోపణలు ఎదుర్కొం టున్న కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి బండి రాఘవరెడ్డిపై పోలీసులు సెర్చ్ వారెంట్ నోటీసులను శుక్రవారం అర్ధరాత్రి లింగాల మండలం అంబ కపల్లిలోని ఇంటికి అతికించారు. మరి కొంత మందికి 41ఎ నోటీ సులను జారీ చేశారు. పులివెందులకు చెందిన వైసిపి సోషల్ మీడి యా జిల్లా కన్వీనర్ వివేకానందరెడ్డి 16వ తేదీ 10 గంటలకి పోలీసు స్టేషన్‌లో హాజరు కావాలని 41ఎ నోటీసులను ఆయన ఇంటికి పోలీసులు అం టించారు. బండి రాఘవరెడ్డిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు ఈ నెల 10వ తేదీ నమోదైన విషయం తెలిసిందే. వైసిపి సామాజిక మాధ్య మాల కార్యకర్త వర్రా రవీంద్రరెడ్డికి రాఘవరెడ్డి కంటెంట్ అందించే వారని రవీం ద్రారెడ్డి చెప్పినట్లు రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ కేసు విషయంలో పులివెందుల డిఎస్‌పి మురళి నాయక్ నోటీసులు జారీ చేశారు.

సోదాలకు పోలీసుల సన్నాహాలు

వర్రా రవీంద్రరెడ్డిపై కేసు నమోదైన వెంటనే అజ్ఞాతంలోనికి వెళ్లి పోయిన ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పిఎ రాఘవరెడ్డిపై సెర్చ్ వారెంట్ పులివె ందుల డిఎస్‌పి మురళి నాయక్ జారీ చేయడంతో పట్టణ సిఐ జీవన్ గంగానాథ్ రాఘవరెడ్డిని పట్టుకోవడం కోసం అనుమానం వచ్చిన ఇళ్లల్లో సోదాలు చేయడానికి తన టీమ్‌ను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

వారం రోజులు గడువు ఇవ్వండి : శ్వేత

సామాజిక మాధ్యమాల అసభ్యకర పోస్టుల వ్యవహారంలో క్రైమ్ నెంబర్ 409/2024లో దాదాపు 45 మందిపైన కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి పులివెందులకు చెందిన వివేకానందరెడ్డికి శుక్రవారం అర్ధరాత్రి 41ఎ నోటీసులు ఇచ్చారు. శనివారం ఉదయం 10 గంటలకు పులివెం దుల డిఎస్‌పి కార్యాలయంలో రావాలని ఇచ్చారు. వివేకా నందరెడ్డి పనినిమిత్తం బయటికి వెళ్లగా తన మొబైల్ ఫోన్ అందుబాటులో లేదని, వారం రోజుల గడువు ఇస్తే తానే స్వయంగా హాజరు పర స్తానని భార్య శ్వేత డిఎస్‌పికి లిఖిత పూర్వకంగా లేఖ రా శారు. వైసిపి అడ్వకేట్ ఓబుల్‌రెడ్డి కూడా డిఎస్‌పికి లెటర్ రాశారు. ఈ కేసుకు సంబంధించిన 41ఎ నోటీ సులు ఎవరెవరికి ఇస్తున్నారో వారి వివరాలను తెల పాల్సి ఉందిగా డిఎస్‌పిని కోరారు. వారి వివరాలను అందజేస్తే పది రోజుల్లో డిఎస్‌పి ఎదుట హాజరు పరుస్తామని అడ్వకేట్ తెలి పారు. డిఎస్‌పి ఉన్న తాధికారుల అనుమతితో వివరాలు వెల్లడిస్తానని ఓబుల్‌రెడ్డికి చెప్పారు.

న్యాయపరంగా పోరాడుతాం : కళ్యాణి

కడప అర్బన్ : తన భర్త వర్రా రవీందర్ రెడ్డిని పోలీసులు హింసించారని, ఈనెల 8న అదుపులోకి తీసుకుని 11న అరెస్టు చేసినట్లు డిజి చెప్పారని వర్రా భార్య కళ్యాణి పేర్కొన్నారు. శని వారం వైఎస్ఆర్ సెంట్రల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్తను ఈ నెల 11న అరెస్టు చేసినట్లు స్వ యంగా డిజి చెప్పారని, కోర్టు రిమాండ్ రిపోర్ట్‌లో కూడా ఇదే చెప్పారని తెలి పారు. ఇది పూర్తి అబద్ధమని, తన భర్తను ఈ నెల 8న కర్నూలు జిల్లా పుల్లూరు టోల్ ప్లాజా వద్ద కారులో వస్తుండగా పోలీసులు అదుపులోకి తీసు కున్నారని చెప్పారు. వీడియోలు తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. అదుపులోకి తీసుకున్న పోలీసులు 12న జడ్జి ముందు హాజరు పరిచారని తెలిపారు. మూడున్నర రోజుల పాటు తన భర్తను చట్ట విరుద్ధంగా అదుపులోకి తీసుకుని చిత్రహింసలకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు వాంగ్మూలాలు తీసుకున్నారని పేర్కొన్నారు. ఇదే విషయాన్ని రిమాండ్‌కు పెట్టే సమయంలో మెజిస్ట్రేట్ దృష్టికి తన భర్త తీసుకువెళ్లారని తెలిపారు. మెజిస్ట్రేట్ రికార్డు చేశారని చెప్పారు. సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నారన్న కక్షతో సీఎం, డిప్యూటీ సీఎం, హోం మినిస్టర్ పోలీసుల ద్వారా తన భర్తను చిత్ర హింసల గురి చేస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయస్థానంపై పూర్తి నమ్మకం ఉందని, పోరాడుతామని పేర్కొన్నారు.

18న సైన్స్ అంశాలపై శిక్షణ

ప్రజాశక్తి - కడప : కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో కంప్యూటర్ సైన్స్ అంశాలపై విద్యార్థులకు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్, స్టార్ డిబిటి కన్వీనర్ డాక్టర్ వై. సావిత్రి, ప్రోగ్రాం కన్వీనర్ వై. అనిత, ఆర్గనైజింగ్ సెక్రటరీ టి. మనోహర రెడ్డి తెలిపారు. ఈనెల 18,19 తేదీలలో కంప్యూటర్ సైన్స్ అంశాలకు సంబంధించిన పోస్టర్లను శనివారం ప్రిన్సిపల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం విజ్ఞాన, సాంకేతిక విద్యా మంత్రిత్వ శాఖ- స్టార్ డి.బి.టి ఆర్థిక సహకారంతో తమ కళాశాలలో డిగ్రీ స్థాయి విద్యార్థులకు 'పైథాన్ ఫర్ డేటా సైన్స్, మిషన్ లెర్నింగ్ అల్గారిథమ్స్' విషయాలపై విద్యార్థి శిక్షణాకార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఉప ప్రధానాచార్యులు ఎం.రమేష్, అకడమిక్ కో-ఆర్డినేటర్ డా.జి.వెంకటసుబ్బయ్య, ఐక్యు ఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ బి. రామచంద్ర, కంప్యూటర్ సైన్సు శాఖ అధ్యాపకులు కె.సంపత్‌కుమార్ రాజు, బి.రేణుకాదేవి, మహబూబ్ సుభాని, వీరారెడ్డి, గోవర్ధన్ పుల్లారెడ్డి పాల్గొన్నారు.

26న నిరసనను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి- కడప అర్బన్ : కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వమైనా తమ విధానాల్లో మార్పు లేదని మోడీ ప్రభుత్వం రుజువుచేసుకుందిని, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలోని ప్రతి విధానాలను అమలుచేస్తున్నాయని, ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఈనెల 26 నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని జిల్లాలో జయప్రదం చేయాలని వక్తలు కోరారు. శనివారం స్థానిక ఎఐటియుసి కార్యాలయంలో సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. సంపద సృష్టించే కార్మిక వర్గాన్ని, ప్రజలకు తిండిపెట్టే రైతాంగాన్ని విస్మరిస్తూనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా పదేళ్లల్లో రూ.19.28 లక్షల కోట్ల రుణమాఫీ, పన్నురాయితీని ప్రోత్సాహాల పేరుతో దోచి పెట్టారని ఆరోపించారు. స్కీం కార్మికులు అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నభోజన కార్మికులను కార్మికులుగా గుర్తించడంలేదని వాపోయారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు శ్రీనివాసులురెడ్డి, మనోహర్, రైతు సంఘం (సిపిఐ)జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బారెడ్డి, భాస్కర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి(సిపిఎం) దస్తగిరిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మల్లికార్జున, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె.సి.బాదుల్లా, నగర కార్యదర్శి యు.మద్దిలేటి పాల్గొన్నారు.

గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుకుందాం

ప్రజాశక్తి-చెన్నూరు : గ్రంథాలయ ఉద్యమకారుల స్మరించుకోవాల్సిన అవసరమెంతైనా ఉందని స్థాని హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం. పద్మనాభం పేర్కొన్నారు. శనివారం చెన్నూరు శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమరావు, ఎస్ఆర్. రంగనాథన్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళలర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజులు, బ్రిటిష్ వారు కేవల తమ కోసమే గ్రంథాలయాలు ఏర్పాటు చేసుకున్నారని, ప్రజలకు అందుబాటులో లేవని పేర్కొన్నారు. కాలక్రమేణ గ్రంథాలయాలు ప్రజల కోసం అందుబాటులో ఉండాలని ఉద్యమకారులు చేసిన కృషి ఫలితంగా నేడు ప్రతి గ్రామానికి గ్రంథాలయాలు వెలిశాయని చెప్పారు. కార్యక్రమంలో జెవివి నాయకులు ఆర్.రంగనాయకులు, నిర్వాహకురాలు ఎ. అరుణకుమారి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి శిబిరానికి విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - కడప : కంద్ర ప్రభుత్వ సంస్థలైన ఎన్‌సిఇఆర్‌టి, ఎన్‌సిఎస్ఎం, విజ్ఞాన భారతి సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ప్రతిభా అన్వేషణ పరీక్షలో కడప జిల్లాకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి శిబిరానికి ఎంపికయ్యారు. ప్రొద్దుటూరు తక్వా హై స్కూల్‌లో ఎనిమిదవ తరగతి చదువుతున్న ఖురేషి సుమయ్య షాకీర్ జిల్లా ప్రథమ ర్యాంక్, ప్రొద్దుటూరు మున్సిపల్ స్కూల్‌లో ఆరవ తరగతి చదువుతున్న కొట్టారెడ్డి గారి స్నేహారెడ్డి జిల్లా ప్రథమ ర్యాంక్, పెసల జాన్ చెరిల్ సుబ్బారెడ్డి జిల్లా సెకండ్ ర్యాంక్ సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. విద్యార్థుల ఎంపిక పట్ల ఆయా పాఠశాలల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేసింది.

దళితులపై దాడులు అరికట్టాలి

ప్రజాశక్తి-గోపవరం : దళితులపై దాడులు నివారలించాలని ఎపి దళిత మిత్ర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కైపు బాబు, డిపిఎఫ్ నాయకులు నాగిపోగు చిన్నయ్య, ఆర్. ఒబయ్య, ఎంపిటిసి సాలువ భాగ్యమ్మ పేర్కొన్నారు. గురువారం వారు బద్వేల్‌లో ఆర్‌డిఒకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాచాయపేటలో 150 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, వారికి శ్మశానం కావాలని ప్రతికా ముఖంగా కోరారని పేర్కొన్నారు. అగ్రకులస్థులు దళితులపై దాడికి పాలప్పడ్డారని, వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఆర్‌డిఒ అధికారులను గ్రామానికి పంపి శ్మశాన సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

'అల్‌షిఫా' రఫీకి సేవారత్న అవార్డు

ప్రజాశక్తి-కడప అర్బన్ : జిల్లాలో మొట్టమొదటి 24 సంవత్సరాల కిందట మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని స్థాపించి కుల, మతాలకు అతీతంగా సేవ చేస్తున్న మహమ్మద్ రఫీకి సోమరాజుల ఫౌండేషన్ వారు 'భారత సేవారత్న నేషనల్ బెస్ట్ సోషల్ సర్వీసు అవార్డు' ప్రకటించారు. శనివారం తెలుగుదేశం రాయచోటి పట్టణ నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి, కడప నగర మైనార్టీ అధ్యక్షులు పఠాన్ ఖాజాపీర్ చేతుల మీదుగా రఫీ అవార్డును అందుకున్నారు. అనంతరం ఘనంగా సన్మానించారు.

అవార్డు అందుకుంటున్న రఫీ

'ఉక్కు' కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

ప్రజాశక్తి - బద్వేలు : జిల్లాలో ఉక్కు పరిశ్రమ స్థాపనకు, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పనకు ప్రాముఖ్యత ఇవ్వకుండా బడ్జెట్ కేటాయింపులు జరిగాయని, ఇది అన్యాయమని, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంలో జిల్లా ఎమ్మెల్యేలు ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బడ్జెట్‌ను 2.94. లక్షల కోట్లతో ప్రవేశపెట్టిందని, ఇందులో విద్యకు, నిరుద్యోగ యువత ఉపాధి కల్పన కోసం, పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం దుర్మార్గమని వాపోయారు. ఎమ్మెల్యేలు ఒత్తిడి చేయకపోవడం చాలా దారుణమన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు ప్రశ్నించకపోతే జిల్లా వ్యాప్తంగా డివైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో ఉక్కు పరిశ్రమ వచ్చేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె. మస్తాన్ షరీఫ్, ఎస్.కె.ఆదిల్ పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

ప్రజాశక్తి - కడప : పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలపై ట్విట్టర్‌లో తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ యువ నేత వెన్నపూస మధు రెడ్డి కోరారు. నాలుగు రోజుల నుంచి ఫెస్‌బుక్, ట్విట్టర్‌లలో షర్మిలపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని కడప వన్‌టౌన్ సిఐ శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ షర్మిలపై తప్పుడు పోస్టుపెట్టడం చాలా విడ్డూరమన్నారు. ఒక మహిళ అని చూడకుండా పోస్టులు పెట్టడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ హమీద్,రఫీ ఖాన్,జహీర్ పాల్గొన్నారు.

బిసి భవన నిర్మాణానికి కృషి

ప్రజాశక్తి - బద్వేలు : నియోజకవర్గంలోని బిసిలందరికీ సౌకర్యంగా ఉండేట్లు బిసి భవన నిర్మాణానికి కృషి చేయాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి గురుమూర్తి కోరారు. పట్టణంలోని బిసి సంఘం కార్యాలయంలో శనివారం బిసి భవన సాధన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గంలో సుమారు 50 శాతానికి పైగా బిసిలున్నారని, సమావేశాలు, శుభకార్యాలు ఏర్పాటు చేసుకునేందుకు అనువైన ప్రభుత్వ స్థలం ఒక ఎకరం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని కోరారు. ప్రజాప్రతినిధులు, అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి బిసి భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బిసి చైతన్య సమితి జాతీయ అధ్యక్షులు బి.సి రమణ, జాతీయ బి.సి సంక్షేమ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామసుబ్బయ్య యాదవ్, బి.సి నాయకులు, సుబ్బరాయుడు, యాదవ్ రంగయ్య, ఎం.శ్రీనివాసులు, జి.నాగార్జున, బోలా నారాయణ, బాలయ్య, శ్రీనివాసులు పాల్గొని ప్రసంగించారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-బద్వేల్: రాష్ట్రంలో నెలకొన్న విద్యా రంగం సమస్యలను కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆర్ఎస్‌యు జాతీయ అధ్యక్షులు రవిశంకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలో ఆర్ఎస్‌యు జిల్లా మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ హాస్టళ్లలో లక్షల మంది విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న హెచ్‌డబ్ల్యుఒ, ఎఎస్‌డబ్ల్యుఒ, ఎబిసిడబ్ల్యుఒ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, ఆర్ఎస్‌యు జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

14న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - కడప : జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీదేవి పోలీసు అధికారులకు సూచించారు. శనివారం తన ఛాంబర్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పోలీస్ అధికారులతో ముందస్తు జాతీయ లోక్ అదాలత్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె , సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ మాట్లాడారు. డిసెంబర్ నెల 14న జిల్లా వ్యాప్తంగా నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌తో ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ అయ్యే విధంగా కృషి చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

వైవీయూలో లా డిపార్ట్‌మెంట్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగివేమన విశ్వ విద్యాలయంలో లా డిపార్టుమెంటు ఏర్పాటు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న న్యాయ విద్యా కళాశాలలో ప్రతి సంవత్సరమూ రెండింటిలోనూ మూడు సంవత్సరాలు ఎల్ఎల్‌బి, ఐదు సంవత్సరాల బిఎ ఎల్ఎల్‌బిలో దాదాపు 4వేల మందికి పైగా విద్యార్థులు న్యాయవిద్య అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. సెమిస్టరు విధానంలో న్యాయవిద్యను అందిస్తూ ఉండడంతో అకడమిక్ కేలండర్ అందించడంలో పరీక్షలు, సెమిస్టరు పరీక్షలు నిర్వహించడంలో యూనివర్సిటీ తాత్కాలిక ఇన్‌ఛార్జిలకు పెనుభారం అవుతుందని చెప్పారు. . దీనివల్ల న్యాయవిద్య అభ్యాసం చేసే విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

నేడు చింతకొమ్మదిన్నె మండల సమావేశం

ప్రజాశక్తి- చింతకొమ్మదిన్నె : మండల సర్వసభ్య సమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశంలో ఆయా శాఖలకు సంబంధించిన అభివృద్ధిపై సమీక్ష, చేపట్టాల్సిన పనులపైనా చర్చిస్తామని తెలిపారు. అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

యువత జాతీయ స్థాయిలో రాణించాలి : విసి

ప్రజాశక్తి - కడప అర్బన్

యువ ఉత్సవ్‌లో విద్యార్థుల ప్రదర్శన

యువ ఉత్సవ్ కార్యక్రమం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకంగా ప్రతిభా పాటవాలను వెలికి తీసేలా, దేశభక్తిని పెంపొందించేందుకు ఉపయోగపడుతు ందని వైవీయూ విసి ఆచార్య కె.కృష్ణారెడ్డి అన్నారు. నెహ్రూ యువ కేంద్ర కడప, వైవీయూ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి 'యువ ఉత్సవ్- 2024" కార్యక్రమం వైవీ యూలోని సురభి సమావేశ మందదిరంలో శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన విసి మాట్లాడుతూ యువతరం సానుకూల దృక్పథంతో పోటీ ప్రపంచంలో రాణించాలన్నారు. ఉరకలెత్తే ఉత్సాహం చూపించే యువతను చూస్తే తమ చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయన్నారు. వైవీయూ రిజిస్ట్రార్ పద్మ ప్రసంగిస్తూ జీవితంలో ఎదురయ్యే గెలుపోటములను సమానంగా స్వీకరించాలని యువతకు ఉద్బోధించారు. వైవీయూ ప్రిన్సిపల్ రఘునాథ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలని హితవు పలికారు. నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కె. మణికంఠ మాట్లాడుతూ యువ ఉత్సవ్‌లో భాగంగా ఇండియా 2047 నాటికీ దేశం ప్రపంచానికి దిక్సూచి లా ఉండాలన్నారు. అనంతరం విద్యా ర్థులు నిర్వహించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టు కున్నాయి. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ వెంకట్రామిరెడ్డి, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువత, వైవీయూ విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

చీడపీడలను ఎప్పటికప్పుడు నివారించాలి

ప్రజాశక్తి -చింతకొమ్మదిన్నె : పంటలకు ఆశించే చీడపీడలను ఎప్పటికప్పుడూ నివారించాలని ఊటుకూరు వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేతలు డాక్టర్ జి. ప్రభాకర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వరరావు , అన్నమయ్య జిల్లా వ్యవసాయాధికారి చంద్రనాయక్, కో-ఆర్డినేరట్ డాక్టర్ ఎ. వీరయ్య పేర్కొన్నారు. శనివారం వ్యవసాయ పరిశోధన కేంద్రంలో నిర్వహిస్తున్న శిక్షణను వారు పరిశీలించారు. వివిధ పంటలకు ఆశించే వైరస్‌ను ఎలా నివారిం చాలో తెలియజేశారు. రబీ కాలంలో పంటలకు పాటించాల్సిన మెలక ువలు, మామిడిలో అధిక పూత రావడం కోసం తీసుకోవాల్సిన చర్యలు వివరించారు.

ఇడబ్ల్యుసిని ప్రభుత్వం ఆమోదించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఇడబ్ల్యుసిని ప్రభుత్వం ఆమోదించాలని కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు వి.పి. నారాయణస్వామి రాయల్ కోరారు. శనివారం నగరంలోని కో-ఆపరేటివ్ కాలనీలో ఉన్న రాష్ట్ర కాపునాడు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలిజ భవన్‌ను ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఓసిల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి 10 శాతం రిజర్వేషన్ కేటాయించిందని చెప్పారు. 2018వ సంవత్సరంలో జీవో కూడా జారీ చేశారని పేర్కొన్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం ఆ జీవోను రద్దు చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఆ ముందు వచ్చిన జీవోను పునరుద్ధరించి ఉద్యోగాలలోనూ, ఉన్నత విద్యాలోనూ 5 శాతం కేటాయించి తమ కులస్తు అభివృద్ధికి పాటుపడాలని కోరారు. సమావేశంలో గ్రేటర్ రాయలసీమ కాపు సంఘం ప్రధాన కార్యదర్శి అబ్బిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు ఎన్.ఎస్ నరసింహులు, కె.కృష్ణమూర్తి, కృష్ణదేవరాయ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఉడుము వెంకటసుబ్బయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి, జనసేన నాయకులు ఏనుగుల రామ్మోహన్ పాల్గొన్నారు.

సర్‌ప్లస్ ఎఎన్ఎంలను రిలీవ్ చేయాలి

ప్రజాశక్తి - కడపఅర్బన్: ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లాలో సర్ ప్లస్ ఎఎన్ఎంలను రిలీవ్ చేయాలని ఎపి ఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు కోరారు. శనివారం డిఎంఅండ్‌హెచ్‌ఒ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల కిందట ఎఎన్ఎంలు స్టాఫ్‌నర్స్ శిక్షణకు వెళ్లారని, వారి స్థానంలో సర్ ప్లస్ ఎఎన్ఎంలు రెగ్యులర్, కాంట్రాక్టు, రెండవ ఎఎన్ఎంలను దాదాపు 100 కిలో మీటర్ల దూరం రీ డిప్లోమెంట్ చేశారని పేర్కొన్నారు. ఇప్పుడు స్టాఫ్ నర్స్ శిక్షణ వెళ్లిన వారు వారి స్థానంలో చేరారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 175 మంది రీ డిప్లోమెంట్ ఉన్న ఎఎన్ఎంలను రిలీవ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, జిల్లా సహా అధ్యక్షులు టి. తిమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు బాలపులయ్య పాల్గొన్నారు.

స్క్రీనింగ్ పరీక్షలు తప్పనిసరి

ప్రజాశక్తి- గోపవరం : ప్రతి ఒక్కరూ వ్యాధుల నిర్ధారణ కోసం స్క్రీనింగ్ పరీక్షలు తప్పక చేయించుకోవాలని వైద్యాధికారులు డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ యశ్వంత్ పేర్కొన్నారు. శనివారం బద్వేల్ మండలంలోని అనంతరాజుపురంలో అంగన్వాడీకేంద్రాల్లో నిర్వహిస్తున్న రాష్ట్రీయ బాలుర స్వస్తిక్ కార్యక్రమాన్ని వారు తనిఖీ చేశారు. ఈ సంక్రమణ, అసంక్రమణ వ్యాధులకు స్క్రీనింగ్ పరీక్షలు చేయాలన్నారు.

24న డైమండ్ జూబ్లీ ఉత్సవాలు

ప్రజాశక్తి-కడప అర్బన్ : యుటిఎఫ్ భవనంలో ఈనెల 24న నిర్వహించే ఆల్ ఇండియా గిరిజన ఉద్యోగుల సంఘం డైమండ్ జూబ్లీ ఉత్సవాలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు కె. కొండయ్య, జాతీయ సహాయ అధ్యక్షులు పి. చంద్రశేఖర్, సిఎస్ఆర్ఎంఒ రిమ్స్ వై. శ్రీనివాసులు, నర్సింగ్ సూపరింటెండెంట్ మాధురిలత పిలుపునిచ్చారు. శనివారం డైమండ్ జూబ్లీ ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. అఖిలాంధ్ర గిరిజన ఉద్యోగుల సంఘం ఏర్పడి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డైమండ్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహించనున్నామని చెప్పారు. కార్యక్రమానికి జిల్లాలోని గిరిజన ఉద్యోగుల జాతీయ అధ్యక్షులు పి.వి రమణ, రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు.

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె : ప్రజల ఆరోగ్యంపై వివిధ రకాలైన క్రిమి కీటకాలు దాడ చేసి అనారోగ్యంపాలు చేస్తూంటాయని,నిర్మూలనకు ముందుస్తు చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఒ నాగరాజు పేర్కొన్నారు. శనివారం చింతకొమ్మదిన్నె సమీపంలో ఉన్ననీటి కుంటను పరిశీలించి అందులో గంబూషియా చేపలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ విష జ్వరాల కారణంగా తరచూ మరణాలు కూడా సంభవిస్తూ ఉంటాయని, ఈ వ్యాధులను వ్యాపింపచేయడంలో దోమలు ప్రధానపాత్ర పోషిస్తూ ఉంటాయని చెప్పారు. నిల్వవున్న నీటికుంటలలో పెరిగే లార్వాలను నిర్మూలించడం ద్వారా దోమల పెరుగుదలను అరికట్ట వచ్చు న్నారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి పి. మనోరమ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రాఘవేంద్ర, జిల్లా సహాయ మలేరియా అధికారి జి. వెంకటరెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి మురళీధర్, స్థానిక ఆరోగ్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలిస్తున్న డిఎంహెచ్ఒ

గోల..గోల!

ప్రజాదృష్టి

సోషల్ మీడియాలో అనుచిత పోస్టుల వ్యవహారంపై రచ్చరచ్చ నడుస్తోంది. రాష్ట్రంలోని రాజకీయ ప్రముఖులపై వైసిపికి చెందిన సోషల్ మీడియా కార్యకర్తలు అనుచిత పోస్టులు పెట్టారనే పేరుతో పరిమితికి మించి వరుసగా కేసులు పెట్టుకుంటూ, అరెస్టుల చేసుకుంటూ పోవడం రాజకీయంగా నష్టపోయే ప్రమాదం పొంచి ఉందనే సంగతి గ్రహించాలి. మోస్తరు వరకు సరే, శృతి మించి రాగాన పడితేనే ప్రమాదం. అధికారం ఉందనే అహభావంతో ప్రత్యర్థులను వేటాడడం క్షంతవ్యం కాదు. 2019 సార్వత్రిక ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన వైసిపి సర్కారు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యర్థులపై దాడుల పరంపర కొనసాగించిన సంగతి తెలిసిందే. 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం దాని దుష్ఫలితాన్ని వైసిపి చవిచూసింది. ఇటువంటి అనుభవాలు కళ్లెదుటే ఉన్నప్పటికీ కూటమి నాయకత్వం సోషల్ మీడియాలో అనుచిత పోస్టుల వ్యవహారాన్ని హద్దు దాటకుండా చూసుకోవాలి. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఇటువంటి దుష్ఫలితాన్ని చవిచూడాల్సి ఉంటుందని గ్రహించాలి. అధికారంలో చేతిలో ఉందనే ఉద్దేశంతో ప్రత్యర్థులే లక్ష్యంగా కేసుల పరంపరను కొనసాగించడం రాజకీయ అనారోగ్యమే అవుతుందని చెప్పవచ్చు. వైసిపి సర్కారు అధికారంలో ఉండడం వల్లే ఇష్టారీతిన పోస్టులు పెట్టారు. దాని దుష్ఫలితాన్ని అనుభవించారు. రాష్ట్రంలో కూటమి అధికారంలో ఉండడం వల్లే కేసులను కొనసాగిస్తే ప్రజల సానుభూతిని కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. సానుభూతి స్థానంలో ఆగ్రహాన్ని చవిచూసే అవకాశం ఉందని గ్రహించాలి. సోషల్ గోలకు ఫుల్‌స్టాఫ్ పెట్టి, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన తల్లికివందనం, అన్నదాతా సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఫీజురీయింబర్స్‌మెంట్, సూపర్‌సిక్స్ పథకాల అమలు గురించి ఆలోచన చేయాలి. అటువంటి కసరత్తు చేయకుండా ప్రత్యర్థులను వేటాడటమే లక్ష్యంగా ముందు కెళ్తే ఎటువంటి ప్రయోజనమూ ఉండదు. విపరీత ధోరణుల కారణంగా ప్రజల సమస్యలు తాత్కాలికంగా తెరమరుగు కావొచ్చు. పాలక పార్టీలకు కొంతకాలం ఉపశమనం కలిగించవచ్చు. రాబోయే టర్మ్‌లో అధికారంలోకి వచ్చే పార్టీలు ఇటువంటి సంప్రదాయాన్ని కొనసాగిస్తే ప్రత్యర్థుల పరిస్థితేమిటో ఆలోచించుకోవాలి. ఏదేమైనా అధికారంలో ఉన్న నాయకత్వం హుందాగా వ్యవహరించాలి. గతంలో వేధింపులకు పాల్పడ్డారనే కారణంతో తామూ వేధింపులను కొనసాగిస్తామంటే చేసేదేమీ లేదు. కాకపోతే మీకు, వారికి ఉన్న తేడా ఏమిటో ఆలోచించాలి. దేనికైనా ఓ పరిమితి ఉంటుందని గ్రహించాలి. గత నెలలో తుఫాన్ బారిన పడిన రైతాంగం పెద్దఎత్తున నష్ట పోయింది. ఇటువంటి బాధిత రైతులను ఎలా ఆదుకోవాలనే అంశంపై ఆలోచన చేయాలి. రబీ సీజన్‌లో పత్తి పంటలో లద్దెపురుగు తెగులు సోకి అపారనష్టం వాటిల్లే అవకాశం ఉందనే ఆందోళన నెలకొంది. లద్దెపురుగు విజృంభణను ఎలా అరికట్టాలో తెలియక రైతాంగం తికమక పడుతోంది. జిల్లా వ్యవసాయశాఖ, కెవికె, ఇతర వ్యవసాయ శాస్త్రజ్ఞుల సలహాలను ఇప్పించే ప్రయత్నాలపై దృష్టి సారించాలి. తుపాన్ బారిన పడిన ఉల్లి రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారు. వారిని ఎలా ఆదుకోవాలనే అంశాలపై దృష్టి సారించాలి. రైతుల సమస్యలపై దృష్టి సారించకుండా ప్రత్యర్థులను ఎలా వేధించాలనే ఉద్దేశంతో సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టారనే కోణంలో ప్రత్యర్థులపై కేసులు పెట్టుకుంటూ పోవడం క్షంతవ్యం కాదనే సంగతిని గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

మాట్లాడుతున్న బ్రాంచ్ మేనేజర్ కృష్ణ కిషోర్

ఖాతాదారులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సింహాద్రిపురం బ్రాంచ్ మేనేజర్ కృష్ణకిషోర్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని నిడివెలగల కస్తూర్బా పాఠశాలలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో నాబార్డ్ వారి సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ ఖాతాదారులకు వివిధగా రుణాలు అందించి, వారి అభ్యున్నతికి తోడ్పడుతున్నామన్నారు. తమ బ్యాంకులో సీనియర్ సిటిజన్లకు డిపాజిట్లపై అత్యధిక వడ్డీ ఇస్తున్నట్లు తెలిపారు. విఎంఆర్ రూరల్ అవేర్నెస్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం ఆధ్వర్యంలో బ్యాంకులో రుణాలు పొం దడం, డిపాజిట్లపై పాటలు, మ్యాజిక్ షోతో చాలా చక్కగా ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ మధుసూదన్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

దోమ లార్వా నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి - ముద్దనూరు

పెద్ద కాలువలో ఉన్న దోమ లార్వా నిర్మూలనకు గంబూజియా చేప పిల్లలను వదిలినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మయ్య తెలిపారు. స్థానిక ఎస్సీ గిరి కాలనీ వద్ద ఉన్న కాలువలో శనివారం పిహెచ్సి వైద్యాధికారి కరిష్మా ఆధ్వర్యంలో దోమ లార్వా నిర్మూలనకు గంబూజియా చేప పిల్లలను వదిలారు. కాలనీలో జ్వరాల కేసులు నమోదు కావడంతో చర్యలు చేపట్టామన్నారు. అధికారుల ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈఓపిఆర్డి వీరభద్రుడు ఆధ్వర్యంలో కాలనీలో బ్లీచింగ్, ఫాగింగ్ చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ శోభ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

గౌరీదేవి పసుపు ప్రతిమలను నిమజ్జనం చేస్తున్న మహిళలు

వైభవం.. గౌరీదేవి నిమజ్జనం

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక బలిజ సంఘం వీధిలో వెలసిన శ్రీ గౌరీదేవి అమ్మవారి నిమజ్జనం శనివారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారి కార్తీక మహోత్సవాలు ఆయు దు రోజులపాటు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షులు నంబూరు కుళాయప్ప, కటిక చంద్రశేఖర్ తెలిపారు. ఆలయ అర్చకులు శంకరమంచి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని వివిధ రకాల అలంకారాలతో భక్తులకు దర్శనం చేయించారు. శనివారం పసుపు ప్రతిమతో తయారు చేసిన అమ్మ వారిని గ్రామోత్సవం నిర్వహించారు. అలిరెడ్డిపల్లె రహదారిలో ఉన్న వృషభా చలేశ్వర స్వామి పుష్కరిణి వద్ద నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కొత్తూరు రెడ్డయ్య, ఆరుసేట్ల రంగయ్య, మహిళా మండలి సభ్యులు, ఆకు తోట సంఘం సభ్యులు, పాలక మండలి సభ్యులు, బలిజ వీధి మహిళలు పాల్గొన్నారు.

సిసి కెమెరాలు వితరణ

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలకు స్థానిక నారాయణ విద్యా సంస్థల అధినేత కొట్టే నారాయణరెడ్డి సిసి కెమెరాలను వితరణ చేశారు. వాటిని శనివారం ఆయన కళాశాల అధ్యాపకులకు అందజేశారు. గత ప్రభుత్వం పులివెందుల-రాయచోటి బైపాస్ రోడ్డు మదీనాపురం వద్ద ఉర్దూ కళాశాలను నిర్మించింది. ఈ ఏడాది నుండి విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారు. ఎక్కువ సంఖ్యలో ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో బాలికలే ఉన్నారు. వీరి రక్షణ నిమిత్తం సిసి కెమెరాలు ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో నారాయణ విద్యా సంస్థల అధినేత నారాయణరెడ్డి తన వంతు సహకారంగా సిసి కెమెరాలను అందజేశారు. వేంపల్లెలోని ఆయా రాజకీయ పార్టీల నాయకులు కూడా సిసి కెమెరాల కోసం తన వంతుసాయం విరాళం అందజేసినట్లు కళాశాల అధ్యాపకులు తెలిపారు. కరస్పాండెంట్ నారాయణరెడ్డికి, ఆయా రాజకీయ పార్టీల నాయకులకు ఉర్దూ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధే తమ లక్ష్యమని మాజీ జెడ్పిటిసి పోరెడ్డి ప్రభాకర్రెడ్డి పేర్కొన్నారు. శనివారం సింహాద్రిపురంలో నూతనంగా నిర్మిస్తున్న జిల్లా పరిషత్ హైస్కూల్ భవనాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మిగిలిపోయిన మౌలిక వసతులను ఏర్పాటు చేయటకు ప్రధానోపాధ్యాయులు ఖాజావలి ఆధ్వర్యంలో ఒక కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు, ప్రభుత్వ ఐడులను ప్రేమించి ప్రోత్సహించే ప్రతి ఒక్కరి నుండి విరాళాలు సేకరించి నూతన స్కూల్ ప్రాంగణంలో అన్ని వసతులు విద్యార్థులకు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆయన నేను సైతం సింహాద్రిపురం జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థిగా రూ.50 వేలు ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి రూ.50 వేలు విరాళం ప్రకటించారు. అనంతరం కమిటీ సమక్షంలో భారతి ఎలక్ట్రికల్ యజమాని కుమారస్వామి రూ.10 వేలు అందజేశారు. పోరెడ్డి ప్రభాకరరెడ్డి సతీమణి పో రెడ్డి విజయలక్ష్మి రూ.10 వేలు విరాళం ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ జయ భారతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన మిద్దె

ప్రజాశక్తి - మైదుకూరు(చాపాడు)

మైదుకూరు పట్టణ పరిధిలోని సంద్యాల రోడ్డు 18వ వార్డులో నివాసం ఉంటున్న చొక్కం అచ్చమ్మ ఇల్లు మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి శని వారం కుప్పకూలింది. ఆ సమయంలో ఇంటిలో ఎవరు లేని సమయంలో కూలడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. తన పేదరికం గుర్తించి అధికారులు పరి హారం అందించి న్యాయం చేయాలని బాధితురాలు కోరుతోంది.

అనారోగ్యంతో విలేకరి కుమార్ మృతి

- ప్రజాసంఘాలు, పాత్రికేయులు, నాయకులు, అధికారుల విచారం

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలంలోని రావులపల్లి దళితవాడకు చెందిన పాత్రికేయులు బండి కుమార్ (56) కొంతకాలంగా అనారోగ్యంగా ఉంటున్నారు. ఆయన కడపలోని చికిత్స చేయించుకుంటున్న నేపథ్యంలో శనివారం పరిస్థితి క్షీణించి మృతి చెందారు. కుమార్ కొన్నేళ్లపాటు వివిధ దినపత్రికల్లో పాత్రికేయులుగా పని చేశారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుమార్ మృతి పట్ల ప్రజాసంఘాల నాయకులు, పాత్రికేయ సంఘం, రాజకీయ నాయకులు, అధికారులు విచారం వ్యక్తం చేశారు.

రూ.10 లక్షలతో ప్రహరీ నిర్మాణం

30 ఏళ్లుగా ప్రహరీకి నోచని పెద్దపసుపుల దళితవాడ ప్రాథమిక పాఠశాల

ప్రజాశక్తి - పెద్దముడియం

మండలంలోని పెద్దపసుపుల దళితవాడ ఎంపీపీ పాఠశాలకు ప్రహరీ నిర్మాణానికి ప్రభుత్వం రూ.10లక్షలు కేటాయించింది. స్కూలు నిర్మించి ముప్పై ఏళ్లవుతున్నా ఇంత వరకూ పాఠశాలకు ప్రహరీ లేదు. ఆకతాయిలు పాఠశాలను అడ్డాగా మార్చుకొని మద్యం సేవించడం, జూదాలు నిర్వ హించేవారు. సిగరెట్ పీకలు, గ్లాసులు, నీళ్ల ప్యాకెట్లతో పాఠశాల ఆవరణ కంపు చేసేవారు. పోలీసులు, స్థానిక పెద్దమనుషులు ఈ ఆకతాయిలను పలుమార్లు మందలించినా ఫలితం లేకపోయింది. అసాంఘిక కార్యక్రమాల పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు లోనయ్యేవారు. ప్రహరీ నిర్మాణంతో ఇలాంటి ఆకతాయి చేష్టలకు కట్టడి చేయవచ్చు. ఉపాధ్యాయులు సొంత ఖర్చులతో పలు మార్లు మొక్కలు నాటినా వాటికి సరైన రక్షణలేక మేకలు, గేదెలు తినేవి. ప్రహరీ ఏర్పాటుతో పచ్చని చెట్లతో పర్యావరణాన్ని పొందవచ్చు. పాఠశాల స్థలాన్ని సమీపంలోని వారు ఆక్రమించారు. ప్రస్తు తం ప్రహరీ నిర్మిస్తుండడంతో ఆక్రమణలు తొలగించనున్నారు. విద్యార్థులు ఆడుకునేందుకు ఆటస్థలం ఏర్పడుతుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాలకు ప్రహరీ నిర్మాణం హర్షణీయం

పాఠశాల ఏర్పాటు చేసి ఏళ్లు గడిచినా ఇంతవరకూ ప్రహరీకి నోచుకోలేదు. తాగుబోతులు, జూదగాళ్లు శృతిమించిపోయేవారు. పలు మార్లు హెచ్చరించినా ఆకతాయిల్లో మార్పురాలేదు. వారి చేష్టలతో విద్యా ర్థులు, ఉపాధ్యాయులు విసుగు చెందేవారు. నేడు కూటమి ప్రభుత్వం ప్రహరీ నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉంది. **- చిన్నయ్య, ఎంఎస్పి నాయకులు, పెద్దపసుపుల**

తూకాలు, కొలతల్లో తేడా వస్తే చర్యలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

తనిఖీ చేస్తున్న పి.జయదేవ్ (ఫైల్)

తూకాలు, కొలతల్లో తేడా వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాయని లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ పి.జయదేవ్ హెచ్చ రించారు. శుక్రవారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ.. తన పరిధిలోని 16 మండలాల్లో విస్తృతంగా దాడులు చేసి, తప్పు చేసిన వారిపట్ల చట్టపరమైన చర్యలు తీసుకోవడం వల్ల ఫలితం దక్కిందన్నారు. బియ్యం, గ్యాస్ విని యోగదారులకు ఖచ్చితమైన తూకంతో అందు తున్నాయన్నారు. గత ఏప్రిల్ నుండి నవం బర్ నెల ఇప్పటి వరకు కాటా లకు, తూకాలకు, తక్కెళ్లకు, కొల బద్దలకు రూ.6,53,425 ముద్ర రుసుం వసూలు చేశామన్నారు. ఎలక్ట్రానిక్ కాటాలకు సంవత్సరానికోమారు, చేతితో తూచే వాటికి రెండు సంవ త్సరాలకోమారు ముద్రలు వేయించుకోవాల్సి ఉందన్నారు. 2,700 కాటాలకు ముద్రలు వేశామన్నారు. తన పరిధి మండలాల్లో 104 కేసులు విధించి రాజీ రుసుం (అపరాధ రుసుం) రూ.9,01,600 వసూలు చేశామన్నారు. తూకం తక్కువ, తయారీ తేదీ లేకపోవడం, తయారీదారుని చిరునామాలేనివి, యంఆర్పి లేనివి, ఎక్కువ ధరకు అమ్మేవాటిని గుర్తించి రాజీ రుసుం వసూలు చేశామన్నారు. తన పరిధిలోని 614 చౌక దుకాణాలకుగాను 540 చౌకదుకాణాలక ముద్రలు వేశామని తెలిపారు. ఇంత వరకు ముద్రలు వేయించుకోనేందుకు రాని వారి నుండి రూ.5వేలు వసూలు చేస్తామన్నారు. ప్రొద్దుటూరులో 140 చౌకదుకాణాలు ఉన్నాయని వీరిలో 40 చౌకదుకాణా దారులు ముద్రలు వేయించుకునేందుకు రాలేదని వీరిపై కేసులు నమోదు చేసి అపరాధ రుసుం వసూలు చేస్తామని ఆయన వివరించారు. ఎరువుల దుకాణాలపై దాడులు నిర్వహించి తూకం తక్కువ వాటికి రూ.3.80లక్షలు అపరాధ రుసుం వసూలు చేశామన్నారు. దీనివల్ల రైతులకు మేలు జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో కొనుగోళ్ల వ్యవహారంలో దళారులపై దాడులు చేసి వారి నుండి రూ.2.20లక్షలు రుసుం వసూలు చేశామన్నారు. అమ్మకాల విషయంలో ఎలాంటి మోసాలకు పాల్పడినా తమ దృష్టికి తేవాలని లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ పి.జయదేవ్ సూచించారు.

భూ అక్రమాలపై ఎంపీ ఫిర్యాదు విడ్డూరం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

కడప ఎంపీ వైఎస్ అవినాష్రెడ్డి నాలుగు రోజుల క్రితం భూ అక్రమాలపై పులివెందుల ఆర్డిఒకు ఫిర్యాదు చేయడం చాలా విడ్డూరంగా ఉందని పులివెందుల టిడిపి ఇన్ఛార్జి బీటెక్ రవి పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ గత అయిదేళ్లలో వైసిపి ప్రభుత్వం చేసిన భూ అక్రమాల గురించి వెలికితీయండని ఎంపీ చెప్పకనే చెబుతున్నారన్నారు. ఎంపీ అన్న తొండూరు మండలం చిన్న కత్తెరపల్లె వద్ద 200 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమించారని ఆయన ఆరోపించారు. అంబకపల్లి గ్రామంలో ఎంపీ పిఎ రాఘవరెడ్డి అటవీభూమిని ఆక్రమించి సాగు చేస్తున్నారన్నారు. వేంపల్లి మండలంలో జడ్పిటిసి ప్రభుత్వ భూమిని ఆక్రమించారని ఆరోపించారు. ఇలా చెబుతూపోతే వైసిపి నాయకుల భూ ఆక్రమణలు అంతాఇంతా కాదని ఆయన పేర్కొన్నారు. భూ ఆక్రమణలు వైసిపి ప్రభుత్వంలోనే జరిగాయన్నారు. త్వరలోనే అన్ని బయటికి తీస్తామని బిటెక్ రవి తెలిపారు. అన్యాయం జరిగితే సహించేది లేదని పులివెందుల నియోజకవర్గంలో ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. ప్రభుత్వం వచ్చినప్పుడు నుంచి ఇంతవరకు ఎప్పుడే కానీ ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్నట్లు వైసిపి నాయకులు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని, వారికి క్షమాపణ కూడా చెబుతానని ఆయన తెలిపారు. సభ్యత నమోదుకు సంబంధించి వైసిపి నాయకులు మాట్లాడడం అర్థరహితమన్నారు. కార్యక్రమంలో పులివెందల పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, నాయకులు ఉన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీటెక్ రవి

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

గ్రంథాలయాలను విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని, విద్యాభివృద్ధికి అవసరమైన పుస్తకాలు ఉన్నాయని కోరగుంటపల్లి, సింహాద్రిపురం గ్రంథాలయాల అధికారులు గంగాదేవి, శేఖర్ సూచించారు. వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించారు.

వేముల : వేముల శాఖ గ్రంథాలయంలో వారోత్సవాల్లో భాగంగా చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. దాదాపు 30 మంది విద్యార్థులు పాల్గొన్నారని లైబ్రేరియన్ గంగాధర్ యాదవ్ తెలిపారు. ఉపాధ్యాయులు జ్యోతి, నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, శ్రీనివాసులు, సూర్యుడు, మహమ్మద్ వలి పాల్గొన్నారు.

- ప్రతి విద్యార్థి పోటీ తత్వం అలవర్చుకుని ముందుకు వెళ్లాలని కోవరగుంటపల్లి శాఖ గ్రంథాలయ అధికారి గంగాదేవి సూచించారు. కోరగుంటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిరణ్కుమార్, శ్రీనివాస్రెడ్డి, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయుడు నాగేంద్ర, రామ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మ్యూజికల్ చైర్ ఆటలో పాల్గొన్న విద్యార్థినులు

మైదుకూరు(చాపాడు) : మైదుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు ఆటల పోటీలు నిర్వహించారు. పరుగు పందెం, మ్యూజికల్ చైర్ వంటి ఆటలు ఆడించారు. విజేతలకు వారోత్సవాలలో చివరి రోజు బహుమతులు ప్రదానం చేస్తామని శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చాపాడులో.. గ్రంథాలయ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి జె.శివశంకర్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : గ్రంథాలయ ఉద్యమకారుల సేవలు మరువలేనివని రిటైర్డ్ టీచర్ చాడ మునిరెడ్డి పేర్కొన్నారు. శనివారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ప్రదమ శ్రేణి గ్రంథాలయంలో గ్రంథాలయోద్యమ కారుల సంస్మరణ సభ గ్రంథాలయ అధికారి తిరుపతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. చిత్ర లేఖనం పోటీ నిర్వహించి విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. రమణ మహర్షి స్కూల్ డ్రాయింగ్ మాస్టర్ నాగరాజు, వైవిఎస్ స్కూల్ డ్రాయింగ్ మాస్టర్ బాలకృష్ణ, 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

వేంపల్లె : వేంపల్లె మెయిన్ బజార్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహించారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా శనివారం గ్రంథాలయ అధికారి వనజా కుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటల పోటీలను ఎంఇఓ స్టాలిన్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుకన్య, రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

క్రీడాకారులు సర్వతోముఖాభివృద్ధి చెందాలి

- పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి

ప్రజాశక్తి - చక్రాయపేట

విద్యార్థులు బాల్యం నుండే క్రమశిక్షణకు పోటీల్లో సర్వతోముఖాభివృద్ధి చెందాలని పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు. శనివారం గండి గురుకుల పాఠశాల జోన్ బి 4 క్రీడా పోటీలు మూడు రోజులుగా 21 పాఠశాలల విద్యార్థులు దాదాపు 700 మంది పైబడి ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన వారికి నాగలగట్టుపల్లె దాసరి ఆంజనేయులు మెమోంటోలను ఉచితంగా అందజేశారు. గండి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సురేంద్రబాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎలాంటి గాయాలు జరగకుండా నిర్వహించారు. మెమెంటో ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా తులసిరెడ్డి పాల్గొన్నారు. కర్నూల్ డిసిఒ శ్రీదేవి, చిత్తూరు డిసిఒ పద్మజ, అనంతపురం డిసిఒ ఉదయశ్రీ, ఆర్కే వ్యాలీ ఎస్ఐ భాస్కర్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ రామయ్య, క్రీడల సమన్వయ అధికారి నీలకంటేశ్వరరావు, పీడీ వైకే ఎల్లారెడ్డి, ఆయా గురుకుల పాఠశాల పీడీలు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పు చారిత్రాత్మకం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

రాష్ట్రంలోని ప్రయివేట్ విద్యాసంస్థల విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం అని ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ సంఘ రాష్ట్ర కన్వీనర్ గడ్డం రాజు శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు, ఫీజు, ఉపాధ్యాయుల జీతాలు, అర్హతలు తదితర వివరాలను పాఠశాల విద్యాశాఖ వెబ్సైట్లో పొందు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని గౌరవ హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించిన తీర్పు చరిత్రాత్మకం అన్నారు. ఈ తీర్పుతో రాష్ట్ర ప్రైవేట్ విద్యా వ్యవస్థలో ఒక ప్రక్షాళనకు హైకోర్టు మార్గం చూపిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టం ఎంత బలమైందో ఈ తీర్పు ద్వారా నిరూపితమైందన్నారు. ప్రైవేట్ యాజమాన్యాల అహంకార అణచివేత ధోరణిని హైకోర్టు తీర్పు ఒక మంచి గుణపాఠం అయిందని గడ్డం రాజు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినది

నా పేరు స్వాతి, నా వయస్సు 21 సం॥లు. నేను నా చదువును నా స్వగ్రామమైన వి.కొత్తపల్లెలో పూర్తి చేశాను. నా సొంతపని నిమిత్తం నా గ్రామం అనగా కొత్తపల్లె నుండి వేముల మండల కార్యాలయం దగ్గరకు ఆటోలో వెళ్తుండగా నా 10వ తరగతి ఒరిజినల్ మార్కుల మెమో మిస్ చేసుకోవడం జరిగింది. దీనిని 26.10.2024వ తేదీన ఉదయం 10.45 ని॥లకు మిస్ చేసుకున్నాను. నా 10వ తరగతి ఎస్ఎస్ నెం.473047 మరియు నా హాల్టికెట్ నెం.1922126636.

వేలం ప్రకటన

వై.యస్.ఆర్. జిల్లా, ప్రొద్దుటూరు మండలం, ప్రొద్దుటూరు టౌన్లో ఉన్న శ్రీ కృష్ణ గీతాశ్రమంనకు సంబంధించిన 4/672 అనే డోర్ నంబర్ గల రూములు/ బిల్డింగులను బాడుగకు ఇవ్వడానికి గాను తేది: 20/11/2024, బుధవారం మధ్యాహ్నం గం.4:00 లకు శ్రీ కృష్ణ గీతాశ్రమం నందు బహిరంగ వేలము నిర్వహించబడును. ఆసక్తి గలవారు వేలములో పాల్గొనాలని కార్యనిర్వహనాధికారి తెలియజేశారు.

కె. రామచంద్రాచార్యులు
M.A., B.Ed.,
కార్యనిర్వహనాధికారి
శ్రీకృష్ణ గీతాశ్రమం

IN THE COURT OF THE HON'BLE ADDL., SENIOR CIVIL JUDGE, KADAPA.

I.P. No. 54/2024

Jangamsetty Lokesh, S/o. J. Rama Krishna, Hindu, aged about 35 years, residing at D.No.20/655, Balajipeta, Madras Road, Kadapa city & District. ...Petitioner

Vs

1) Nanubala Chinna Venkata Subbaiah, S/o. N. Naganna, Hindu, aged about 56 years, Business, residing at D.No.4/55-B, Jangampalli Village, Mydukur Mandal, Kadapa District.
2) Medasani Suneel Kumar, S/o. Late M. Nadipi Ganganna, Hindu, aged 35 years, Business, residing at D.No. 1/379-1, Ashok Nagar, Kadapa city & District.
3) Koneru Venkata Subbaiah, S/o. K. Venkatesu, Hindu, aged about 34 years, Business, residing at D.No. 41/921, Sankarapuram, Chinna Chowk, Kadapa city & District.
4) Sanka Sasidhar, S/o. S. Ramachandra, Hindu, aged about 34 years, residing at D.No. 6/1551, Opp:220 KV Sub-Station, Sankarapuram, Chinna Chowk, Kadapa city & District.
5) Nanubala Sudhakar, S/o. N. Venkata Subbaiah, Hindu, aged about 32 years, Business, residing at D.No. 4/55, Viswanathapuram, Jangampalli Village, Mydukur Mandal, Kadapa District.
6) Medasani Ankamma, W/o. Late M.Nadipi Ganganna, Hindu, aged 57 years, Housewife, residing at D.No.1/379-1, Ashok Nagar, Kadapa city & District.

...Respondents

GENERAL PUBLIC NOTICE & RESPONDENTS

The above named petitioner filed the above I.P., praying the Hon'ble Court to declare him as an indigent person and also for other reliefs.either respondents or any persons are having objections to appear before the above named Court on 03-12-2024 either in person or through your authorized counsel. Failing which the matter will be decided as exparte.

//By Order of the Court//

ANDE SUBRAMANYAM,
Advocate for Petitioner,
KADAPA.

పక్కాగృహాలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు ఏసుదాసు

పేదల సొంతింటి కల తీరేనా..!

ప్రజాశక్తి -ముద్దనూరు : పేదల సొంతింటి కల తీరేనా అని సిపిఎం జమ్మలమడుగు తాలూకా కార్యదర్శి జి.ఏసుదాసు పేర్కొన్నారు. జమ్మలమడుగు రహదారిలో ఉన్న ప్రభుత్వ లే అవుట్ పక్కాగృహాలహాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏసుదాసు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం పక్కా గృహాల నిర్మాణం కోసం వేలకోట్లు ఖర్చు పెట్టి 24 లక్షల కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేసిందన్నారు. ఇప్పటి వరకు పేదల సొంతింటి కల నెరవేరలేదన్నారు. ప్రభుత్వం కేటాయించిన ప్రభుత్వ లే అవుట్లో అప్పు చేసి లక్షలు ఖర్చు పెట్టి బేస్ మట్టాలు వేశారన్నారు. ఇంకొందరు ఇళ్లను నిర్మించుకున్నారని తెలిపారు. ప్రభుత్వం మారడంతో ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వమైన పేదవారి సొంత ఇంటి కల సాకారమయ్యేలా చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఏ.వినయ్కుమార్, సురేష్ పాల్గొన్నారు.

కూటమి పాలనలో 'సీమ'కు అన్యాయం : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె : కూటమి అయిదు నెలల పాలనలో రాయలసీమకు 10 అన్యాయాలు, మోసాలు, ద్రోహాలు జరిగినట్లు పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సాంకేతిక శిక్షణా కేంద్రం తరలించడం అన్యాయమన్నారు. కొప్పర్తి పారిశ్రామికవాడలో ఉన్న ఎంఎస్ఎంఇ సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని చంద్రబాబు ప్రభుత్వం ఈ ఏడాది సెప్టెంబర్ 24న జీవో 56 ద్వారా అమరావతికి తరలించిందని చెప్పారు. పులివెందుల ప్రభుత్వ వైద్య కళా శాలకు జాతీయ మెడికల్ కమిషన్ ఈ ఏడాది ఆగష్టు 16న 50 ఎంబిబిఎస్ సీట్లు మంజూరు చేసిందని, వాటిని వద్దని ఈ ఏడాది సెప్టెంబర్ 10న చంద్ర బాబు ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందన్నారు. రాయలసీమకు అన్యాయం చేస్తే మాత్రం రాయలసీమ పొలిమేరల నుండి కూటమి పార్టీలను ప్రజలు తరిమి కొడతారని తులసిరెడ్డి పేర్కొన్నారు.

అమరావతికి తరలించొద్దు

ప్రజాశక్తి - ఖాజీపేట : రాయలసీమ ప్రాంతంతోపాటు నెల్లూరు, ఒంగోలు జిల్లాలకు ప్రధాన కేంద్రంగా కడప జిల్లాలో కొనసాగుతున్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం అమరావతికి తరలించాలనుకోవడం సహేతుకం కాదని వైసిపి నేత రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. మండలంలోని దుంపలగట్టులో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సొంత భవనం కలిగి ఉందన్నారు. 40 శాఖలకు పైగా సొంతభవనాలున్నాయని తెలిపారు. వ్యాపారంలో రుణాల మంజూరు, డిపాజిట్ల సేకరణ, నిరర్థక ఆస్తులు వసూలులో అగ్రగామిగా ఉన్న ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించాలనుకోవడం ప్రజా, రైతు, ఉద్యోగ వ్యతిరేక చర్యగా ఆయన అభివర్ణించారు.

కార్యకర్తల సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి - ఖాజీపేట : కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా టిడిపి పనిచేస్తుందని, ప్రతి ఒక్క కుటుంబం సభ్యత్వ నమోదు తప్పక చేయించుకోవాలని బి.కొత్తపల్లె సింగిల్విండో మాజీ అధ్యక్షులు ముత్తూరు రఘురామి రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని బి.కొత్తపల్లి పంచాయతీలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సభ్యత్వం పొందడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ముత్తూరు చిరంజీవిరెడ్డి, ముత్తూరు వెంకటరెడ్డి, సుధీర్రెడ్డి పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనాలివ్వాలి

ప్రజాశక్తి-ఎర్రగుంట్ల : సిమెంట్ పరిశ్రమలు కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా వారి శ్రమను దోపిడి చేస్తున్నాయని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు వి.అన్వేష్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతు జువారి, ఐసిఎల్, భారతి, దాల్మియా సిమెంట్ పరిశ్రమలలో చాలా సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసి వారి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల యాజమాన్యాలు సిండికేటై ఇష్టం వచ్చినట్లు ధరలు పెంచుకుంటున్నాయని పేర్కొన్నారు. కార్మికులకు సక్రమంగా పనులు చూపడం లేదనీ ఒకరోజు పని ఉంటే ఒకరోజు పని ఉండదన్నారు. రిటైర్డ్ అయిన కార్మికులకు రూ.మూడు వేల మించి పింఛను ఇవ్వడం లేదని తెలిపారు. 30 ఏళ్లకుపైగా వారితో పనులు చేయించుకొని వారి జీవనానికి సరిపడా పెన్షన్ ఇవ్వకుంటే ఏలా అని ప్రశ్నించారు.

IN THE COURT OF THE HON'BLE ADDL., SENIOR CIVIL JUDGE, KADAPA.

I.P. No. 62/2024

Kasiralla Prasad, S/o. Late K. Brahmaiah Achari, Hindu, aged 41 years, residing at D.No. 14/602-2, Venu Gopala Swamy Street, Kadapa City, Y.S.R. District. ...Petitioner

Vs

1) Miriyala Adi Narayana, S/o. M. Venkataiah, Hindu, aged 45 years, Business, residing at D.No. 9/541, Agadi Street, Kadapa city & District.
2) Yadati Venkata Subbaiah, S/o. Y. Krishnaiah, Hindu, aged about 46 years, Business, residing at D.No. 10/410, Bellum Mundy Street, Kadapa city & District.
3) Inukolu Ramachandra, S/o. I.Venkata Ramana, Hindu, aged about 40 years, Business, residing at D.No. 8/1367, Saipeta, Kadapa city & District.
4) Syed Valli, S/o. S. Khadar Hussain, Muslim, aged about 38 years, Business, residing at D.No. 6/941, Arts College Road, Proddatur Town, kadapa District.
5) P. Madhavachari, S/o. Eswarachari, Hindu, aged about 46 years, residing at D.No.35/104-36-6, Devuni Kadapa, Kadapa city & District.
6) Penikalapati Sekharachari, S/o. P. Eswarachari, Hindu, aged about 49 years, Business, residing at D.No. 37/1194-2-1, near Vinayaka Swamy Temple, Road No.5, Chinna Chowk, Kadapa city & District.
7) Koppoli Venkata Rami Reddy, S/o. K. Rami Reddy, Hindu, aged about 50 years, Business, residing at D.No. 57/508, Sastry Nagar, Akkayapalli, Kadapa city & District.
8) Senikkayala Rama Prasad, S/o. Sanjamma, Hindu, aged about 43 years, Business, residing at D.No. 14/62, near Gowri School, Pedda Bestha Veedhi, Kadapa city & District.
9) Thummisetty Prathap, S/o.Sreenivasulu, Hindu, aged about 37 years, Business, residing at D.No.3/220,Nagireddypalli Village, Buggalapalli Panchayat C.K. Dinne Mandal, Kadapa District.
10) Shaik Mahamood, S/o. Shaik Hajipeera, Muslim, aged about 46 years, Business, residing at D.No. 14/610, Venugopala Swamy Veedhi, Nakash Street, Kadapa city & District.
11) Chilakapati Sailajamma, W/o. C. Venkatachari, Hindu, aged about 52 years, Business, residing at D.no. 14/583-1, Venu Gopala Swamy Street, Nakash Street, Kadapa city & District.
12) Patan Sekhshakhan, S/o. P. Khaja Khan, Muslim, aged about 40 years, residing at D.No. 8/79, 4th Street, Bhagath Singh Colony, Proddatur Town, Kadapa District.
13) Ramoji Maheswari, W/o. Dharma Chari, Hin du, aged about 48 years, residing at D.No. 58/277-11, Akkayapalli, Sastry Nagar, Kadapa city & District.
14) Araveti Kalavathi, W/o. R. Mallikarjuna Achari, Hindu, aged about 45 years, Business, residing at Pedda Rangapuram Village, Pulivendula Mandal, Kadapa District.
15) K. Swapna, W/o. R. Sivarama Brahmachary, Hindu, aged about 37 years, residing at D.No. 77/174, SBI Colony, near Mariyapuram, Kadapa city & District.

...Respondents

GENERAL PUBLIC NOTICE & RESPONDENTS

The above named petitioner filed the above I.P., praying the Hon'ble Court to declare him as an indigent person and also for other reliefs. If either respondents or any persons are having objections to appear before the above named Court on 25-11-2024 either in person or through your authorized counsel. Failing which the matter will be decided as exparte.

//By Order of the Court//

ANDE SUBRAMANYAM,
Advocate for Petitioner,
KADAPA.